DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం 24-04-2026

## నారాయణపురం లో విగ్రహ పున: ప్రతిష్ట



- శ్రీ కోదండరామ ధ్వజస్తంభ మరియు శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి ద్వారపాలక గణపతి దాసాంజనేయ రామాలయ నూతన జీవ ధ్వజ శివలింగ విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమం ఈరోజు అట్టహాసంగా జరిగింది.

5



# ప్రాణం తీసిన ఆర్టీసీ సమ్మె

## డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి

- ఎంజిఎం నుండి హైదరాబాద్ కు తరలించే క్రమంలోనే మృతి
- రెండు రోజులుగా 80%కాలిన శరీరంతో పోరాడి చివరకు ప్రాణాలు కోల్పోయాడు
- ప్రైవేట్ భయమే సమ్మెకు కారణమా?
- సర్కారుపై నమ్మకం సన్నగిల్లిందా?
- తెలంగాణ ఆర్టీసీ కార్మికుల అభద్రతకు కారణమేంటి?

వరంగల్ జిల్లా నర్సంపేటలో బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ చికిత్స పొందుతూ మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. కార్మికుల సమస్యల నేపథ్యంలో జరిగిన ఈ ఘటన ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.<శంకర్ గౌడ్ సుమారు 80 శాతం కాలిన గాయాలతో ప్రాణాపాయ స్థితిలో 2 ఉండగా, వైద్యులు అత్యవసర చికిత్స అందించారు. పరిస్థితి అత్యంత విషమంగా మారడంతో గురువారం గ్రీన్ ఛానెల్ ద్వారా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి నుంచి హైదరాబాద్  కు తరలించే ప్రయత్నం చేశారు. అయితే నగరానికి చేరుకున్న అనంతరం ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు సన్నిహితులు వెల్లడించారు

డిడి9 వార్త,హైదరాబాద్ :

## కంచన్‌బాగ్‌లో ఉద్రిక్తత

- కవితను అపోలో ఆసుపత్రిలోకి వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులు
- "లోపలికి ఎందుకు అనుమతి లేదు?" అంటూ పోలీసులను ప్రశ్నించిన కవిత
- జాగృతి నాయకులతో కలిసి ఆందోళన

ఆసుపత్రి ఎదుట నిరసన 2



## అట్టహాసంగా జరిగిన రెడ్డీస్ కళ్యాణమండపం శంకుస్థాపన కార్యక్రమం..



ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు మరియు DCC ప్రెసిడెంట్ తోట దేవీప్రసన్న.

3



## మేడారంలో ముమ్మరంగ పారిశుద్య పనులు...!!

- గద్దెల ఆవరణలో చెత్త,చందారం ఏరివేత,,,
- పనులను పరశీలించిన సర్పంచు ఫీరీల భారతి-వెంకన్న,,
- భక్తులు... గ్రామస్తులుకోసం ఈ పనులు..

మేడారంలో పారిశుద్యపను చేస్తున్నారు గ్రామపంచాయితీ సిబ్బంది, కారొబార్ ఈపనుల ను చేపిస్తున్నారు ప్రతీరోజు వే లాదిగా భక్తులు వస్తున్నారు  ఆదివారం అయితె చేప్పవశం  ఉండదు ఉదయం 5 గంటల నుంచి 9 గంటలకె మొక్కులు ముగించుకుని పోతున్నారు .

8



# ప్రాణం తీసిన ఆర్టీసీ సమ్మె

## డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి

- పెరుగుతున్న ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు
- జిల్లాలకు బదిలీలు తప్పవన్న సంకేతాలు
- బకాయిలో ఉన్న పీఆర్సీలు
- గుర్తింపు ఎన్నికలు లేక బలహీనమైన కార్మిక సంఘాలు
- పాత బస్సులతో పెరిగిన పనిభారం
- పెరుగుతున్న ప్రైవేట్ బస్సుల భాగస్వామ్యం

**డిడి9 వార్త,హైదరాబాద్ :**

ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆవేదన రేకెత్తించింది.శంకర్ గౌడ్ మరణం ఒక్క వ్యక్తిగత విషాదం కాదు... ఇది ఆర్టీసీ వ్యవస్థలో పెరిగిన అనిశ్చితి, భయం, ఒత్తిడికి ప్రతిబింబంగా మారింది. సమ్మె మధ్యలో కార్మికుడు ప్రాణలు కోల్పోవడం, సమస్యల తీవ్రతను స్పష్టంగా బయటపెట్టింది. తెలంగాణ ఆర్టీసీలో నెలకొన్న సమ్మె పరిస్థితులు కార్మికుల్లో పెరుగుతున్న ఆందోళనను ప్రతిబింబిస్తున్నాయి. ప్రజల రోజువారీ ప్రయాణానికి కీలకమైన ఈ సంస్థలో సమస్యలు పేరుకుపోవడం, వాటి పరిష్కారంలో ఆలస్యం జరగడం కార్మికులను సమ్మె దిశగా నెట్టింది. రోజుకు వేల సంఖ్యలో బస్సులు నడిపిస్తూ లక్షలాది మందికి సేవలం దిస్తున్న ఆర్టీసీ సంస్థలో ఉద్యోగుల భద్రత, భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొంది. గతంలో ఇచ్చిన హామీల అమలు ఆలస్యం కావడం వల్ల ప్రభుత్వంపై నమ్మకం దెబ్బతింటోందని కార్మిక వర్గాలు భావిస్తున్నాయి.

**ఎలక్ట్రిక్, అద్దె బస్సుల ప్రభావం**

పట్టణాల్లో కాలుష్యాన్ని తగ్గించాలన్న



ఉద్దేశంతో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాన్ని ప్రభుత్వం పెంచుతోంది. అయితే ఈ మార్పుల నేపథ్యంలో సిబ్బందిని జిల్లాలకు బదిలీ చేయడం, అద్దె బస్సులను ప్రవేశపెట్టడం కార్మికుల్లో సందేహాలకు దారి తీసింది. ఈ చర్యలు సంస్థను క్రమంగా ప్రైవేట్ వైపు మళ్లిస్తు న్నాయన్న భావన బలపడుతోంది.

**బదిలీలు, విధానాలపై సందేహాలు**

ప్రైవేట్ ఆలోచన లేదని ప్రభుత్వం చెబుతు న్నప్పటికీ, నగరాల్లో ఉన్న సిబ్బందిని జిల్లాలకు మార్చడం, ప్రైవేట్ బస్సులకు అవకాశాలు కల్పించడం ఎందుకన్న ప్రశ్నలు కార్మికుల్లో వ్యక్తమవుతున్నాయి.

**పీఆర్సీ, హామీల ప్రభావం**

రెండు పీఆర్సీలు పెండింగ్ లో ఉండటం, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు లేకపోవడం అసంతృప్తికి కారణమవుతోంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగుల భవిష్యత్తుపై స్పష్టత లేకపోవడం కూడా ఆందోళనను పెంచుతోంది.

**పాత బస్సులతో పెరిగిన ఒత్తిడి**

పాతబడ్డ బస్సులు కారణంగా పనిభారం పెరుగుతోంది. నిర్దేశిత సమయం కంటే ఎక్కువగా పని చేయాల్సి రావడం, తరచూ సాంకేతిక లోపాలు తలెత్తడం వల్ల సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్త బస్సులపై స్పష్టమైన చర్యలు కనిపించక పోవడం కూడా అసంతృప్తిని పెంచుతోంది.

**సమ్మె ప్రభావం**

సమ్మె కొనసాగితే సంస్థకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లే పరిస్థితి ఉంది. ప్రయాణికులతో పాటు అనుబంధ రంగాలపై ఆధారపడినవారికి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

**సంక్షేమ పథకాలపై ప్రభావం**

మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే పథకం అమలులో కూడా అంతరాయం ఏర్పడింది. రోజువారీగా దీనిపై ఆధారపడే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ పథకానికి సంబంధించిన బకాయిల అంశం కూడా చర్చనీయాంశంగా మారింది. సమ్మె లో ఒక డ్రైవర్ ప్రాణాలు కోల్పోయిన ప్రభుత్వం స్పందించకపోతే జరిగిన పరిణామాలకి జరుగుతున్న వాటికి పూర్తి భాద్యత వహించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది

# కంచన్ బాగ్ లో ఉద్రిక్తత

**హైదరాబాద్,(డి డి9 వార్త)**

హైదరాబాద్ కంచన్ బాగ్ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను తెలంగాణ పోలీసులు ఆసుపత్రిలోకి వెళ్లకుండా అడ్డుకోవడంతో ఉద్రిక్తత పెరిగింది. ఆర్టీసీ డ్రైవర్ ఘటనపై స్పందించేందుకు కంచన్ బాగ్ లోని డీఆర్డీవో అపోలో ఆసుపత్రికి చేరుకున్నారు. అయితే ఆమెను లోపలికి అనుమతించకపోవడంతో పోలీసులతో వాగ్వాదం చోటుచేసుకుంది. "నేను ఆసుపత్రిలోకి ఎందుకు వెళ్లకూడదు? కారణం చెప్పాలి" అంటూ కవిత పోలీస్ అధికారులను ప్రశ్నిం



చారు. తనను అడ్డుకోవడం అన్యాయమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి వద్దకు చేరుకున్న తెలంగాణ జాగృతి నాయకులు కూడా కవితకు మద్దతుగా ఆందోళన చేపట్టారు. కొంతసేపు ఉద్రిక్తత కొనసాగగా, పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు అదనపు బలగాలను మోహరించారు. ఈ ఘటనతో ఇప్పటికే ఆర్టీసీ సమ్మె కారణంగా ఉద్రిక్తంగా ఉన్న పరిస్థితులు మరింత వేడెక్కాయి. కంచన్ బాగ్ వద్ద జరిగిన ఈ పరిణామం రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసింది.





# ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా సంగెం రమేష్ నియామకం

**జనగామ ఏప్రిల్ 23(డిడి 9వార్త )**
**బ్యూరో**

వరంగల్ జిల్లా చెన్నరావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన ఉద్యమ నాయకుడు రజకుల హక్కుల కోసం అనేక పోరాటాల్లో పాల్గొన్న సంగెం రమేష్ గారికి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కండువా కప్పి సంఘంలోకి ఆహ్వానం పలుకుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామక పత్రాన్ని జనగామ జిల్లా కేంద్రంలో వైఎస్సార్ భవనంలో జరిగిన సమావేశంలో అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్. ఈసందర్భంగా



సంగెం రమేష్ గారు మాట్లాడుతూ నాపై నమ్మకంతో అప్పజెప్పిన భాధ్యతలను ఉమ్మడి వరంగల్ జిల్లా రజక జాతి ప్రయోజనాలకోసం చైతన్యం కోసం,వారి అభివృద్ధి కోసం ముఖ్యంగా ఎస్సీ రిజర్వేషన్ కోసం రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు పనిచేస్తామని నా నియామకానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, ఏదునూరి వీరన్న,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కాసర్ల యాకలక్ష్మీ, ఈస్ట్ జోన్ కన్వీనర్ నార్లగిరి కుమారస్వామి,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి పొలాస అశోక్.

# కాంగ్రెస్ పార్టీ ఆర్ టి సి కార్మికుల మోసం చెయ్యడం పద్ధతి కాదు

- **డా. జాడి రామరాజు నేత**

**డీ డీ 9 వార్త, ములుగు :**

ఏప్రిల్ 23 గురువారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ఆర్ టి సీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తిస్తామని చెప్పి 2సంత్సరాలు పూర్తి అయినప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చక పోవడం వలనే ఈ రోజు తెలంగాణ ఆర్ టి సీ కార్మికులు బస్సు లు బంద్ పెట్టి రోడ్ల మీదకు వచ్చి సమ్మె చెయ్యడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కారణం అన్నారు. నాడు బి ఆర్ ఎస్ పార్టీ అధికారం లో ఉండగా ఆర్ టి సీ కార్మికుల కు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కార్మికులు ఆత్మహత్య లు చేసుకున్నా పట్టించుకోని బి ఆర్ ఎస్ నాయకులు నేడు కార్మికుల మీదప్రేమ ఉన్నట్టు నటించడం బి ఆర్ ఎస్ నాయకులకే చెందిందాని అన్నారు కానీ నాడు ఆర్ టి సీ కార్మికుల బలహీనతను ఆచార చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఆర్ టి సీ ని ప్రభుత్వం లో విలీనం చేసి ఆర్ టి సీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తిస్తామని చెప్పి



మోసం చెయ్యడం వలనే ఆర్ టి సీ కార్మికులు బంద్ కు పిలుపు నిచ్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారం కోసం ఇవ్వని హామీలు లేవు తెలంగాణ భూభాగం లోమనుషలతో పాటు మోస పోనీ జంతువు లేదు అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం కోసం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తే ప్రయాణికులకు రవాణాసౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉన్నదాని అన్నారు. అదే విదంగా కాంగ్రెస్ పార్టీ ఆర్ టి సీ కార్మికులతో పాటు నిరుద్యోగ భృతి మహిళలకు 2500వందలు తులం బంగారం వృద్ధాప్ప పింఛన్ పదవ తరగతి పాస్ అయిన వారికీ స్కూర్టీ హామీలు నెరవేర్చని వెడల బీజేపీ పార్టీ ప్రజల పక్షాన పోరాటం చెయ్యడానికి సిద్దంగా ఉన్నామని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా. జాడి రామరాజు నేత అన్నారు.





# అట్టహాసంగా జరిగిన రెడ్డీస్ కళ్యాణమండపం శంకుస్థాపన కార్యక్రమం..

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..**
- **ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు మరియు DCC ప్రెసిడెంట్ తోట దేవీప్రసన్న.**

**మణుగూరు. ఏప్రిల్ 23**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,మణుగూరు రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య ఆధ్వర్యంలో మణుగూరు మండలంలోని రైల్వే స్టేషన్ తోగ్గుడెం రోడ్ వద్ద నిర్మించబడనున్న రెడ్డీస్ కళ్యాణ మండపంకు ఈరోజు ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు శంకుస్థాపన చేసి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..సమాజ అభివృద్ధి దిశగా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యత కలిగినవని, కళ్యాణ మండపం ద్వారా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు మంచి వేదిక లభిస్తుందని పేర్కొన్నారు. సమాఖ్య సభ్యులను అభినందిస్తూ, భవనం నిర్మాణం నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అలాగే ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మణుగూరు ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సమాజ ఐక్యతకు, సామూహిక కార్యక్రమాలకు ఈ కళ్యాణ మండపం ఒక కేంద్రంగా నిలుస్తుందని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని సదుపాయాలతో నిర్మించాలని ఆకాంక్షించారు. రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య చేపట్టిన ఈ శుభకార్యాన్ని అభినందిస్తూ, నిర్మాణ పనులకు తన సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా DCC అధ్యక్షులు తోట దేవి ప్రసన్న, రెడ్డి సమాఖ్య ప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు,యువ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యని మర్యాద పూర్వకంగా కలిసిన నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చకిలం ఉపేందర్

**జనగామ ఏప్రిల్ 23(డిడి 9వార్త )**
**బ్యూరో**

హనుమకొండలోని కనకదుర్గ కాలనీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్యని బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు చకిలం ఉపేందర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయవాదుల సమస్యలు, కోర్టు సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు న్యాయసేవలను మరింత మెరుగుపరచాల్సిన అవసరం వంటి అంశాలపై చర్చించారు.

బార్ అసోసియేషన్ ప్రతినిధులు తమ సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకువెళ్లగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హామీ ఇచ్చారు. న్యాయవాదుల సంక్షేమం, కోర్టుల మౌలిక వసతుల పెంపు కోసం తన వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చకిలం ఉపేందర్‌తో పాటు సభ్యులను ఎంపీ అభినందించారు. వారు న్యాయవాదుల హక్కుల పరిరక్షణలో, ప్రజలకు మెరుగైన న్యాయసేవలు అందించడంలో ముందుండాలని ఆకాంక్షించారు.

ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్లు లలిత కుమారి, సాంబశివరాజు తదితర కీలక సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఆర్ టి సి కార్మికుల న్యాయమైన పోరాటానికి మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ..

- **ఎన్నికల సమయంలో కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్..**

**మణుగూరు. ఏప్రిల్ 23**
**(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఆర్టీసీ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు గారి ఆదేశాల మేరకు గురువారం నాడు మణుగూరులో ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలియజేస్తూ మద్దతు కార్యక్రమం నిర్వహించబడింది.

ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లు అయిన పెండింగ్ బకాయిల చెల్లింపు, జీతాల సవరణ, ఉద్యోగ భద్రత, ఖాళీ పోస్టుల భర్తీ, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు రావలసిన ప్రయోజనాల మంజూరు, కార్మిక సంక్షేమ పథకాల అమలు, విధుల్లో భద్రతా చర్యలు వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గట్టిగా హెచ్చరించారు.

ఎన్నికల ముందు హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులను మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైందని మండిపడ్డారు. తెలంగాణ కోసం పోరాడిన కార్మిక వర్గాన్ని ఇబ్బందులకు గురిచేస్తే బిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కురి నాగేశ్వరరావు, టౌన్ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, మాజీ జెడ్పీటీసీలు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆర్టీసీ కార్మికులకు సంఘీభావం తెలిపారు.

# జనగామ లో చార్టెడ్ అకౌంటర్లకు చారిటబుల్ ట్రస్టులకు సంబంధం ఏమిటి?

జనగామ ఏప్రిల్ 23(డిడి9) వార్త

జనగామచేసే వృత్తి చార్టెడ్ అకౌంట్లు చేసేది ,బోగస్ పనులు అని అనుమానాలు? కొన్ని కోట్ల సి ఎస్ ఆర్ ఫండ్స్ వినియోగం పై అనుమానాలు? జిల్లాలో చారిట బుల్ ట్రస్టుల పేరుతో నిధుల విని యోగంపై సందేహాలు వ్యక్తమవు తున్నాయా? రూపాయలు కొన్ని కోట్ల సి ఎస్ ఆర్ ఫండ్స్ నిజంగా సేవా కార్యక్రమాలకు ఖర్చయ్యా యా? లేక ఇతర మార్గాలకు మళ్లించబడ్డాయా ఈ నిధులు పొందిన ట్రస్టులు సక్రమంగా నమోదు చేయబడ్డవేనా వాటి కార్యకలాపాలు పారదర్శకంగా ఉన్నాయా? పేపర్‌పైనే సంస్థలు నడుస్తున్నాయనే అనుమానాలు ఎందుకు వ్యక్తమవుతున్నాయి ఫార్మా ప్రైవేట్ రంగాలు,పాఠశా లలు,అనాథాశ్రమాల పేరుతో పొందిన నిధులు నిజంగా లబ్ధి దారులకు చేరాయా?

లేదా కేవలం రికార్డులకే పరి మితమైపోయాయా ఫార్మా కం పెనీలతో అనుబంధం చూపుతూ నిధుల ప్రవాహం జరిగిందా ఉంటే ఆ లావాదేవీలు నిబంధన లకు అనుగుణంగానే జరిగాయా సి ఎస్ ఆర్ నిధుల వినియోగం పై సంబంధిత సంస్థలు సమగ్ర వివరాలు వెల్లడించాయా?ఫార్మా కంపెనీలకు మరియు ట్రస్ట్ లకు మధ్య బ్యాంకర్లు సహాయం ఉన్నదా? ఈ వ్యవహారంపై ఇప్పటివరకు ఎలాంటి అరెస్టు లు జరగకపోవడానికి కారణ మేంటి? పూర్తిస్థాయి విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందా? సంబంధిత అధికారులు, ఆడిట్ విభాగాలు ఈ అంశంపై దృష్టి సారించాయా? పోలీసులు లేదా ఇతర దర్యాప్తు సంస్థలు విచారణ ప్రారంభిస్తాయా? ప్రజల నిధుల వినియోగంపై స్పష్టత కోసం బాధ్యులు ముందుకు వచ్చి వివరణ ఇవ్వాలా పారదర్శకత కోసం ప్రత్యేక దర్యాప్తు కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందా ఈ అంశంపై సంబంధిత విభాగాలు దృష్టి సారించి పార దర్శకంగా విచారణ నిర్వహిస్తా యా అన్నది ఇప్పుడు కీలకంగా మారింది.. హవాలా మార్గంలో కొందరు రియల్టర్స్ ,ఉన్నట్టు ప్రజలకు అనుమానాలువెల్లు వెత్తుతున్నాయి.



# పాఠశాల సామాగ్రి అమ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మహాదేవపూర్ ఏప్రిల్ 23 ( డిడి 9 వార్త )

మహాదేవపూర్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో డీమాలిష్ చేసిన పాత గదులకు సంబంధించి కలప, ఇతర సామాగ్రినిఅ మ్ముకున్న వారిపై చర్యలు తీసుకోవాలని బీఆరెస్ మహి ళవిభాగం మంథని నియోజ కవర్గం ఇంచార్జ్ కేదారి గీత గురువారం నాడు జిల్లా కలె క్టర్, జిల్లా విద్యాధికారు లకు ఫిర్యాదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ వేలం నిర్వహించకుండా అక్రమంగా విక్రయించారని ఆమె ఆ ఫిర్యా దులో పేర్కొన్నారు. జిల్లాలో 24 పాఠశాలల్లో శిథిలావస్థకు చేరిన పాత గదులను డీమాలిష్ చేస్తున్నారని,మహాదేవపూర్ పా ఠశాలలోని 8 గదులను కూడా డీమాలిష్ చేశారని, నిబంధనల ప్రకారం ఆయా గదుల్లోని విని యోగించిన విలువైన ఇనుప సామాగ్రి, ఇతర వస్తువులను ప్రభుత్వ ఆధీనంలో భద్రపరిచి, బహిరంగ వేలం ద్వారా విక్ర యించాలి కానీ, కానీ కొందరు పాఠశాలసిబ్బంది,ఇంజనీరింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది కలిసి నిబంధనలకు విరుద్ధంగా,ఎలాంటి వేలం నిర్వ హించకుండా సదరు సామాగ్రిని అక్రమంగా విక్రయించినట్లు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై పూర్తిస్థాయి విచారణజరిపించి,అక్రమాలకు పాల్పడిన అధికారులపై శాఖాప రమైన చర్యలు తీసుకోవాలని, అక్రమంగా విక్రయించిన ప్రభు త్వ సామాగ్రిని తిరిగి స్వాధీనం చేసుకొని, నిబంధనల ప్రకారం బహిరంగ వేలం నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని ఫిర్యా దులో పేర్కొన్నారు.

# ఈ నెల 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ...

- **పేరెంట్స్ ఉపాధ్యాయుల మీటింగ్ లో విద్యార్థులకు వార్షిక ప్రోగ్రెస్ రిపోర్ట్స్ పంపిణీ....**



డీ డీ 9 వార్త, ములుగు :

విద్యార్థులకు వేసవి సెలవుల పై పలు సూచనలు చేసిన హెచ్ఎం భాగ్యలక్ష్మి వెంకటాపూర్ మండలం లోని నల్లగుంట గ్రామ జడ్పిహెచ్ఎ స్ పాఠశాలలో గురువారం రోజున పాఠశాలకు చివరి రోజు కాగా విద్యార్థుల యొక్క తల్లితండ్రులకు మరియు ఉపాధ్యాయులకు ఈ వార్షిక సం.రం చివరి మీటింగ్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా గా గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ హాజరు కావడం జరిగింది. ఇందులో భాగం గా విద్యార్థులకు ఆన్లైన్ ప్రోగ్రెస్ రిపోర్టర్ లను గ్రామ సర్పంచ్ భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ మరియు పాఠశాల హెచ్ఎం భాగ్యలక్ష్మి చేతుల మీదుగా విద్యార్థులకు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం ను ఉద్దేశించి గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఉత్తీర్ణులైన విద్యార్థులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే వచ్చే అకాడ మిక్ ఇయర్ గాను ముందుగానే ప్ర ణాళిక చేసుకోవాలని దానికి గాను తల్లిదండ్రులతో మమేకమై విద్యార్థు లను పాఠశాలకు వచ్చేలా అందరం కలిసికట్టుగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, తెలియజేయడం జరిగింది.హెచ్ఎం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవు లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు తెలియజేశా రు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కే. భాగ్యలక్ష్మి,పాఠశాల వార్డ్ మెంబర్ ఇటికాల సుమలత,ఉ పాధ్యాయులు కే. సుబ్బారెడ్డి, జి.సృ జన, నాసిమ్మతర్,ఎస్.శ్రీనివాస చా రి,సిహెచ్.శ్రీనివాస్,కే. నరేష్,ఎస్. పద్మకర్ రెడ్డి, మక్బూల్ పాషా,తల్లి తండ్రులు రామగిరి శ్రీనివాస్,బుర్ర సదానందం,బొడ్డుపెల్లి రాజకొమ రయ్య,అనూష,స్వప్న పాల్గొన్నారు.

# పుష్కర పనులు వేగవంతం చేయాలి

- **కలెక్టర్ రాహుల్ శర్మ**

భూపాలపల్లి ఏప్రిల్ 23( డిడి 9వార్త )

భక్తుల సౌకర్యార్థం సరస్వతి అంత్య పుష్కరాల పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.

గురువారం నాడు ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో అంత్య సర స్వతి పుష్కరాలు ఏర్పాట్లపై ఆయన సమగ్రంగా చర్చించారు. పుష్క రాల సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు వివిధ శాఖల అధికారులు చేపట్టిన పనుల పురోగతిని రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య, పీఆర్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, ప్రణాళిక, రవాణా, పర్యాటక, అగ్నిమాపక అధికారులతో సమీ క్షించారు. ముఖ్యంగా కాళేశ్వరంలో సరస్వతి ఘాట్ వద్ద జరుగుతున్న పనులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఘాట్



సిద్ధం చేయడం, షట్టరింగ్ పనులు, స్టాంప్ కాంక్రీట్ వేయడం కొనసా గుతున్నాయని వేగం పెంచాలని సూచించారు. పేవర్ బ్లాక్స్ వేసే పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. భద్రత, పారిశుద్ధ్యం, తాగునీరు, రవాణా తదితర అన్ని ఏర్పాట్లను సమన్వయంతో నిర్వ హించాలని సూచించారు. భక్తులు స్నానాలు ఆచరించేందుకు షవర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ CMD డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారితో మరో చారిత్రాత్మక ఒప్పందం..

- **ఎస్ బి ఐ లో సాలరీ అకౌంట్ కలిగిన కార్మికులు సహజ మరణం పొందితే 10 లక్షల రూపాయల ఉచిత బీమా పథకం అమలు..**
- **హర్షం వ్యక్తం చేసిన ఏరియా టి బి జి కె ఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి.**



మణుగూరు. ఏప్రిల్ 23 (డి డి 9వార్త)

సింగరేణి కార్మికుల సంక్షేమం పై సింగరేణి చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, డైరెక్టర్ పర్సనల్ మరియు ఫైనాన్స్ గౌతం పోట్రూ ప్రత్యేక చొరవ చూపడం సంతోషకరమైన అంశమని మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. సింగరేణి సంస్థ లో పని చేసే కార్మికులు సహజ మరణం పొందితే ఆ కుటుంబానికి ఆసరాగా 10 లక్షల రూపాయలు ఉచిత భీమా పథకం అమలు చేసే విధంగా ఇటీవలే యూనియన్ బ్యాంక్ వారితో ఒప్పందం కుదుర్చుకున్న సింగరేణి యాజమాన్యం గురువారం నాడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారితో కూడా సహజ మరణానికి 10 లక్షల రూపాయలు ఒప్పందం కుదుర్చు కోవడం చారిత్రాత్మక నిర్ణయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. యూనియన్ బ్యాంకు తో పాటు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో కార్పొరేట్ శాలరీ అకౌంట్ కలిగిన సింగరేణి కార్మికులకు ఈ బీమా పథకం ఏప్రి యల్ 01 నుంచి వర్తించే విధంగా నిర్ణయం చేయడం కార్మిక కుటుం బాలకు ఎంతో భరోసా ఇస్తుందని ఆయన తెలియచేశారు. సి యం. డి, డైరెక్టర్ (పా), తీసుకున్న నిర్ణయం పట్ల కార్మికులు,వారి కుటుంబ సభ్యులు ఆనందం సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలియచేశా రు. కేసీఆర్ పాలనలో టి బి జి కె యస్ గుర్తింపు కార్మిక సంఘం గా ఉన్న సమయంలో టి బి జి కె యస్ రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి ప్రత్యేక చొరవ మేరకు సింగరేణి లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారితో మొదటి సారిగా భీమా ఒప్పంద పథకం అమలుకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కార్మిక కుటుంబాల శ్రేయస్సు ను దృష్టిలో ఉంచుకొని ఆనాడు టి బి జి కె యస్ చేసిన భీమా ఒప్పందాలు నేడు కార్మిక కుటుంబాల్లో వెలుగులు ప్రసాదిస్తున్నాయని ఆయన తెలి యచేశారు. ఎలాంటి రుసుము లేకుండా ఆనాడు యస్ బి ఐ బ్యాంక్ వారితో మొదటి సారిగా టి బి జి కె యస్ ఒప్పందం కుదుర్చుకున్న సమయంలో 20 లక్షల రూపాయల ప్రమాద భీమా ఒప్పందం ఉందని ఆ తర్వాత భీమా పథకాన్ని 40 లక్ష లకు పెంచడం జరిగిందని నేడు అది కోటి రూపాయలకు భీమా పథకం చేరడమే కాకుండా నేడు సహజ మరణానికి 10 లక్షల రూపాయలు ఒప్పందం చేయడం ఆనాడు టి బి జి కె యస్ ముందు చూపుతో చేసిన ఒప్పందాలు నేడు కార్మిక వర్గానికి శ్రీరామరక్ష లాగా నిలుస్తున్నాయ ని ఆయన తెలియచేశారు. సంస్థ ప్రగతి కోసం రేయింబవళ్లు కష్టపడి పనిచేసే కార్మికుల కష్టాన్ని గుర్తించి సహజ మరణ భీమా పథకం 10 లక్షల రూపాయలు ఒప్పందం చేసిన సింగరేణి సంస్థ చైర్మెన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి కీ, డైరెక్టర్ పా గౌతం పోట్రూ కు, మరియు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి మణుగూరు ఏరియా టి బి జి కె యస్ తరుపున హృదయ పూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ప్రగతి లో కీలక భూమిక పోషిస్తున్న కాం ట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు కూడా సహజ మరణానికి భీమా పథకం అమలు అయ్యేలా సింగరేణి యాజమాన్యం చొరవ చూపాలని తెలిపారు.సింగరేణి సంస్థలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్ తో పాటు ఇతర బ్యాంక్ లలో వారి కుటుంబ అవసరాలను బట్టి కార్మికులు సాలరీ ఖాతాలు పొంది ఉన్నారని అలాంటి కార్మికుల బ్యాంక్ ఖాతాలను గుర్తించి వారితో కూడా ఒప్పందాలు అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియచేశా రు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగెల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, కమటం పరమేష్ కుమా ర్,పికె నాగరాజు,మస్తాన్, జంగం రాజ్ కుమార్.గుగులోత్ రమేష్ నాయక్, పద్దం శ్రీనివాస్, వినయ్ కుమార్, కోన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





# నారాయణపురం లో విగ్రహ పున: ప్రతిష్ట మరియు ధ్వజస్తంభం ప్రతిష్టాపన పాల్గొన్న జారే ఆదినారాయణ

- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు
- శ్రీ కోదండరామ ధ్వజస్తంభ మరియు శ్రీ రమా సహిత వీర వెంకట సత్యనారాయణ స్వామి ద్వారపాలక గణపతి దాసాంజనేయ రామాలయ నూతన జీవ ధ్వజ శివలింగ విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమం ఈరోజు అట్టహాసంగా జరిగింది.
- ఈ కార్యక్రమంలో చిన్నంశెట్టి .మోహన్ (శేఖర్) మాధవి దంపతులు మరియు చందా. రమేష్, మాధవి దంపతులు ప్రత్యేక ఆకర్షణ..
- ప్రతి ఇంట ఆడబిడ్డలతో ఊరంతా సందడిలో నారాయణపురం గ్రామం వికసించింది.
- శ్రీ రమా వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని దర్శించుకున్న గ్రామ పెద్దలు, ఇంటి ఆడపడుచులు..
- ఊరు పెద్దలు సహాయ సహకారాలతో మహా అన్న సమారాధన అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు...
- యువత మహా అన్న సమారాధన పాల్గొని



**నడిపించిన తీరు అమోఘం అంటున్న గ్రామస్తులు...**

**అశ్వరావుపేట:ఏప్రిల్ 23(డిడి 9 వార్త)**

అశ్వరావుపేట మండలం నారాయణపురం గ్రామంలో శ్రీ రామ సహిత సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో ఈరోజు అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ట మరియు శ్రీ కోదండరామ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితుల సాక్షిగా కోవెలలో నిలువైన దేవతామూర్తులు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు శ్రీ జారే ఆదినారాయణ గారు విచ్చేసి పూజా కార్యక్రమంలో మరియు వేద పండితుల ఆశీర్వాదాలు తీసుకున్న ఎమ్మెల్యే జారే. మరియు మాజీ ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరావు పూజా కార్యక్రమంలో పాల్గొని పెద్దలతో ముచ్చటించారు. ఈరోజు ఉదయం 4:00 నుండి పూజా కార్యక్రమంలో పాల్గొన్న వేద పండితులు నిర్వహించిన పూజలు గోపూజ ,గణపతి పూజ ,పుణ్య ఆవచనం, గర్త న్యాసం, బీజ న్యాసం, రత్న న్యాసం, యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్ట, కళావాహన, మహా పూర్ణహుతి, మహాబలిహరణ, మరియు కళ శోధ్యాసనము నిర్వహించారు ఈ కార్యక్రమాలు చూస్తూ కనులారా వీక్షించిన నారాయణపురం ఆడపడుచులు, గ్రామ పెద్దలు, యువత , సందడి వాతావరణంలో నారాయణపురం కిటికీటలాడిన ఆలయాలు స్నేహితులు, చుట్టాలతో ఊరంతా ఎటు చూసినా ఆహ్లాదకరంగా మారిన వేళ యోగక్షేమాలు పలకరింపులతో ఊరంతా సందడి వాతావరణం నెలకొంది .ఆలయ పరిసర ప్రాంతంలో శ్రీరామ శ్రీరామ అన్న నినాదంతో పులకరించిన హిందుత్వ సోదరీ సోదరులు పలికిన వేళ భూమి ఆకాశాలు దద్దరిల్లి లాగా చేసిన నినాదాలు భక్తి భవములో మునిగిన నారాయణపురం. మధ్యాహ్నం నుండి మహా అన్న సమారాధనలో పాల్గొని భక్తులకు 5000 మందికి పైగా ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ మరియు గ్రామ పెద్దలు సహాయ సహకారాలతో ఎంతో హటహాసంగా జరిగిన తీరు చూసిన భక్తులు ఆడపడుచులు యువత మేమున్నామని ముందుకు వచ్చి మంచి పలకరింపులతో వడ్డించిన తీరు అందరిని ఆకర్షించాయి. ధ్వజస్తంభం దాతగా బుధూరు. వెంకటప్పయ్య వారి భార్య జ్ఞాపకార్థముగా ముందుకు వచ్చి ప్రతిష్టాపనలో భాగంగా దగ్గరుండి అన్ని చూసుకున్న 70 సంవత్సరాలు వయసులో కూడా మంచి చెయ్యాలని ఆలోచనతో నడిపించిన తీరు అందరినీ ఆలోచన చేసింది. విగ్రహ దాతగా చిన్నంశెట్టి మోహన్ (శేఖర్) మాధవి దంపతులు వారి తల్లి దండ్రులు చిన్నంశెట్టి శోభనాద్రి, వెంకమ్మ జ్ఞాపకార్థం వారు ఇవి కాక ఈ జంట దేవాలయాలకు ఎన్నో వసతులు సమకూర్చటంలో ముందుంటారని నారాయణపురంలో అందరికీ తెలిసిన విషయమే ఈ కుటుంబంతో మరో కుటుంబం మేమున్నామని చందా రమేష్, మాధవి దంపతులు కూడా వారి తల్లి గారుచందా రామాయమ్మ జ్ఞాపకార్థంఈ కార్యక్రమంలో ధన రూపంలో ఎంతో సహకరించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇరువురు దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

ఇవి కాక వివిధ పట్టణ ప్రజలు మరియునారాయణపురం గ్రామస్తుల సహకారాలతో ఈ కార్యక్రమాలు శ్రీకారం చుట్టారని ఆలయ కమిటీ చైర్మన్ నారదాసు పూర్ణచంద్ర రామారావు వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసిన చైర్మన్ ...ఈ కార్యక్రమానికి మోహన్ రెడ్డి, జుజ్జురీ వెంకన్న బాబు గ్రామ పెద్దలు చందా లక్ష్మి నరసయ్య, నిర్మల పుల్లారావు, చిన్నంశెట్టి నరసింహారావు, చెడే సుబ్బారావు, చెడే రాంబాబు, నులకని శ్రీనివాసరావు, చందు వెంకట ముసలయ్య, కేశెట్టి ప్రసాద్, చందా రామారావు, బాసిపోయిన సత్యం, వైస్ ప్రెసిడెంట్ ఆకుల శీను, చిన్నంశెట్టి నాగేంద్ర, పసుపులేటి కొండయ్య, చిన్నంశెట్టి శ్రీనివాస్, కూకటి రామారావు, సవరం సుబ్బారావు, ఇంటి శ్రీనివాసరావు, నిర్మల మల్లికార్జున్ రావు, యాదగిరి రాము, మిండ .పెద్ద దుర్గారావు, ఆకుల నాగేశ్వరరావు, కుకునూరు బాపిరాజు, పసుపులేటి నరేష్, మరియు గ్రామ యువత, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు







# టీఎస్ జేయు రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జిగా జోడు ప్రదీప్

**డీ డీ 9 వార్త, ములుగు :**

ఆర్టీసీ క్రాస్ రోడ్ లో నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు ఇండియా వారి జాతీయ కార్యవర్గ సమావేశం అనంతరం టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షు,కార్యదర్శులు పురుషోత్తం నారగోని, తోకల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో జోడు ప్రదీప్ ముదిరాజ్ ని టీఎస్ జేయు తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జిగా ప్రకటించడం జరిగింది. అనంతరం ప్రదీప్ ముదిరాజ్ ఇన్చార్జిగా ప్రకటించిన సందర్భంగా టీఎస్ జె యు కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్ స్టేట్ సంయుక్త కార్యదర్శి తడుక సుధాకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ ప్రధాన కార్యదర్శి రవీందర్ పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ నర్సరీని సందర్శించిన డిఆర్డీఏ పీడీ శ్రీరామ్

**బోనకల్,ఏప్రిల్ 23,(డీడీ9 వార్త):**

ఖమ్మం జిల్లా డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీరామ్ బోనకల్ గ్రామ పంచాయతీలో గల నర్సరీని గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా నర్సరీలో పెంచుతున్న మొక్కల సంరక్షణ ,నిర్వహణ విధానాలను పరిశీలించారు.ఈ సందర్భంగా నర్సరీలో ఉన్న వివిధ రకాల మొక్కల పెంపకం,నీటి సరఫరా,శుభ్రత తదితర అంశాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు.ప్రతి మొక్కను సమర్థవంతంగా సంరక్షించి,గ్రామాల హరితాభివృద్ధికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే,నర్సరీల ద్వారా గ్రామాల్లో పచ్చదనం పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని తెలిపారు.మొక్కలను గ్రామ ప్రజలకు పంపిణీ చేసి ,ప్రతి ఇంటా చెట్లు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

**డిఆర్డీఏ పీడీ శ్రీరామ్‌కు ఘన సన్మానం:**

ఖమ్మం జిల్లా డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీరామ్‌ను ఏపీడి రామకృష్ణ ను బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ బానోత్ కొండలు ఘనంగా సన్మానించారు. గ్రామ నర్సరీ సందర్శనకు వచ్చిన సందర్భంగా ఆయనకు శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. గ్రామ అభివృద్ధి ,హరిత కార్యక్రమాలపై ఆయన చేస్తున్న కృషిని ఈ సందర్భంగా వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి,గ్రామ సర్పంచ్ జ్యోతి,ఉప సర్పంచ్ కొండ, పంచాయతీ కార్యదర్శి కోళ్ల రాజేశ్వరి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ

**బోనకల్,ఏప్రిల్ 23,(డీడీ9 వార్త):** బోనకల్ గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు.ఎమ్మార్పీఎస్ నాయకులు మంద నాగరాజు రాణిల కుమారుడు చందు సుమతీల వివాహ వేడుకకు ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు,ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి,వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బోనకల్ గ్రామ సర్పంచ్ వారు జ్యోతి ఉపసర్పంచ్ కొండ స్థానిక ప్రజలు, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. వివాహ వేడుకలో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్న మంద కృష్ణ మాదిగ,అతిథులతో ఆత్మీయంగా మమేకమయ్యారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, బంధుమిత్రులు, ఎంఆర్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ దంపతులను ఘన సన్మానించిన మందకృష్ణ మాదిగ

**బోనకల్,ఏప్రిల్ 23,(డీడీ9 వార్త):** బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి,ఉప సర్పంచ్ బానోతు కొండలను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఘనంగా సన్మానించారు. గ్రామంలో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా ఆయన సర్పంచ్ ఉప సర్పంచ్ దంపతులకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు.గ్రామ అభివృద్ధి, ప్రజా సేవలో వారు చేస్తున్న కృషిని ఈ సందర్భంగా కొనియాడారు.

మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రజాప్రతినిధులు అంకితభావంతో పని చేయాలని సూచించారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,గుండపునేని సుధాకర్ రావు,తెల్లాకుల రజిని,అశోక్, కొండ,గ్రామ పెద్దలు,ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సెకండ్ స్పెల్ సెన్సస్ పై శిక్షణ

**మహాదేవపూర్ ఏప్రిల్ 23(డి డి 9 వార్త)** భారత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టబోయే జనాభా గణన రెండు వేల ఇరవై ఏడు కు సంబంధించిన ఎన్యూమరేటర్లకు సూపర్వైజర్లకు నిర్వహించాల్సిన ఇంద్ర గణనకు సంబంధించి మూడు రోజుల శిక్షణకార్యక్రమం గురువారం నాడు ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ప్రారంభించారు. ఈ శిక్షణకు ప్రభాకర్ రెడ్డి, బిల్లా రఘునాథ రెడ్డి ఫీల్డ్ ట్రైనర్స్ గా వ్యవహరించారు. ఈ ప్రారంభ సమావేశంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి ట్రైనీలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్యూమరేటర్లు కచ్చితత్వంతో కూడిన సమాచారం సేకరించాలని మొత్తం సమాచారం డిజిటల్ విధానంలోనే ఉంటుందని అన్నారు. ఎంపిడిఓ రవీంద్రనాథ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా: బిఆర్ఎస్ నాయకులు జక్క కాంతమ్మ దశదినకర్మలో పాల్గొని ఆర్థిక సహాయం

**మంగపేట ఏప్రిల్ 23డిడీ 9 వార్త** ములుగు జిల్లా, మంగపేట మండలం ఓడగూడెం గ్రామానికి చెందిన జక్క కాంతమ్మ గారు ఇటీవల పరమపదించారు. వారి దశదినకర్మ కార్యక్రమం గ్రామంలో నిర్వహించబడింది. బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు, పార్టీ జిల్లా నాయకులు కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు పరామర్శలు తెలిపారు. ఈ సందర్భంగా కర్మ కాండలు నిర్వహించేందుకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే, మరణించిన కాంతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు చిట్టి మల్ల సమ్మయ్య, మల్లూరు దేవస్థానం కమిటీ మాజీ చైర్మన్ నూతన కంటి ముకుందం, గ్రామ కమిటీ అధ్యక్షులు కర్నపల్లి నరసింహారావు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు బియ్యం శ్రీను, గ్రామ కమిటీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తెల్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా చిదరగడ్డ సాయి



మురళి, పద్యం సందీప్, తెల్ల నాగేష్, చిట్టి తిరుపతి, చీకుల్ల రాజా, బియ్యం సత్యం, బియ్యం లాలయ్య, సాధనపల్లి వీరయ్య, పిట్ట భాస్కర్, పిట్ట సంతోష్, చిక్కుల మనోజ్, కాకర్ల ప్రశాంత్, రాజమళ్ళ చిన్ని, రాజమళ్ళ శ్రీను, పిట్ట వెంకటేష్ తదితరులు హాజరయ్యారు.

## కలెక్టరేట్ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**బోనకల్,ఏప్రిల్ 23,(డీడీ9 వార్త):** ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముట్టడి నిరసన కార్యక్రమానికి బోనకల్ మండల బీఆర్ఎస్ పార్టీ అన్ని గ్రామ శాఖల నాయకులు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు, ఖమ్మం జిల్లాలో అత్యధికంగా పండించిన మొక్కజొన్న రైతుల పాలిట శాపంగా మారిందని రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోల్లో ఎకరాకి 26 క్వింటాళ్ల నిబంధనని ఎత్తివేసి రైతులకు మేలు చేసే విధంగా పండించిన పంటను కొనుగోలు చేయాలన్నారు,అన్ని మార్క్ ఫెడ్ లను ఓపెన్ చేసి సకాలంలో కేంద్రాలకు బస్తాలని పంపి రైతులకు ఇబ్బంది కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలనీ డిమాండ్ చేశారు,బీఆర్ఎస్ ప్రభుత్వం నాడు చివరి గింజ వరకు కొని రైతులను రాజులుగా చేసిందని గుర్తు చేశారు,రైతుల మద్దతుగా



జరగబోయే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ బీఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కార్మికశాఖ అధ్యక్షుడు బంధం నాగేశ్వరరావు,పారా ప్రసాద్,గద్దల వెంకటేశ్వర్లు,యంగల కనకయ్య తదితరులు ఉన్నారు.





## గింజ కటింగ్ లేకుండా కొనుగోలు జరిపే నియోజకవర్గం పెద్దపల్లి

**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 24:** ప్రభుత్వ విప్ విజయ రమణా రావు రైతుల నుండి గింజ కట్టింగ్ లు లేకుండా వడ్ల కొనుగోలు చేసే విషయంలో రాష్ట్రంలోనే పెద్దపల్లి నియోజకవర్గ అగ్రభాగాన నిలుస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. పెద్దపల్లి మండలం పాలెం, కాసులపల్లె, గోపయ్యపల్లి, కాపుల పల్లె, కనగర్తి, బొంపెల్లి, మేరపల్లి తదితర గ్రామాల్లో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు సెంటర్లను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల నుండి కటింగుల పేరిట కొనుగోలు సెంటర్లలో ధాన్యం నిలువు దోపిడి చేశారని అన్నారు. ఆరుగాలం కష్టపడి రక్తాన్ని చెమటగా మార్చి రైతులు పండించిన పంటలను కటింగుల పేరిట బిఆర్ఎస్ పెద్దలు దోచుకు తిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సన్న వడ్లకు బోనస్ అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతులు తరచూ వడ్లు కాకుండా పంటల మార్పిడి పై శ్రద్ధ చూపాలని కోరారు. సేంద్రియ ఎరువులను వాడితే భూసారం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ కూర మల్లా రెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ నూగిల్ మల్లయ్య, ఏ ఎల్లి శెంకర్, అరె సంతోష్, బండారు రామూర్తి, అర్కూటి సంతోష్, అంజి నాయక్, మల్లేష్, ముత్యాలు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం అంశంపై హైకోర్టు తీర్పు, – తెలంగాణ ప్రజల విజయం

- **బి.ఆర్. ఎస్ సీనియర్ నాయకులు : సుడి శ్రీనివాస్ రెడ్డి**

**గోవిందరావుపేట, ఏప్రిల్ 23( డి డి 9 వార్త)** కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో బి.ఆర్.ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావులకు హైకోర్టు ఇచ్చిన ఊరటపై మాజీ ఎంపీపీ, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,సుడి శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రెస్ నోట్ విడుదల చేశారు.ప్రెస్ నోట్ లో ఆయన మాట్లాడుతూ, హైకోర్టు ఇచ్చిన ఈ నిర్ణయం కేవలం బీఆర్ఎస్ పార్టీ విజయమే కాకుండా మొత్తం తెలంగాణ ప్రజల విజయమని అభివర్ణించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా ఎలాంటి తదుపరి చర్యలు తీసుకోవద్దని కోర్టు స్పష్టంగా ఆదేశించడం న్యాయం గెలిచిందనడానికి నిదర్శనమన్నారు. పీసీ ఘోష్ కమిషన్ తన విచారణలో కనీస నిబంధనలు పాటించలేదని, 2025 జూలైలో ప్రభుత్వం సమర్పించిన నివేదిక రాజకీయ ప్రయోజనాల కోసం తయారుచేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న అసత్య ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, రాజకీయ కక్షతో ప్రాజెక్టు ప్రతిష్టను దెబ్బతీయాలనే ప్రయత్నాలు కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సత్యం ఎప్పటికైనా గెలుస్తుందని, తెలంగాణ అభివృద్ధికి కాళేశ్వరం ప్రాజెక్టు చేసిన సేవలను ఎవరూ చెరిపివేయలేరని స్పష్టం చేశారు.



ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిసి తుమ్మల హరిబాబు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహా నాయక్, మాజీ రైతుబంధు కోఆర్డినేటర్, పిన్నింటి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# గ్రామం అభివృద్దిదిశగా ఆహర్నిశలు సర్పంచు సేవలు,,,!!

- ఏసమస్య వచ్చిన తెల్సుకుని పరిష్కరించడం లక్షం,,,
- ముఖ్యంగా తాగునీరు,పారిశుద్యం, ఆరోగ్యం కాపాడటం,,
- అందరిసాకారం వార్డునెంబర్లు
- పెద్దలు,,ఉపసర్పంచు,,,
- విధిగా గ్రామసభలు ప్రజాపాల నప్రగతి ప్రణాళిక నిర్వహన,,,

**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త ఏప్రిల్ 23**

గ్రామం బాగుండాలె,,ప్రజలు మంచిగా ఉండాలె అనెదిశగా అభివృద్ధి పనులు చేస్తున్నారు తాడ్వాయి మండలంలోని కాటాపురంలొ అభివద్ధి పనులు చక చకా నడుస్తున్నాయి గ్రామంలొ ఎసమస్య వచ్చినా తెల్సుకుని పరిస్కరిస్తున్నారు

సమస్యలపై దృష్టిపెట్టిన సర్పచుదిడ్డిమొహన్ రావు ఆహర్నిశలు ప్రజలకు చేదొడు వాదొడుగా నిలుస్తున్నారు 15 రోజుల కిందట వైద్య బృందాన్నిపిలిపించి కంటిపరీక్షల మెగా హెల్తు క్యాంపును నిర్వహించారు గ్రామంలోని ప్రతి ఇంటొ ఓకరు ఇద్దరు,,ముగ్గురు కంటి పరీక్ష లు చేయించుకుని అద్దాలు తెచ్చుకున్నారు మరికొందరు ఆపరేషన్ చేయించుకున్నారు ఇలంటి సేవచేయు అదృష్ట ఏసర్పంచుకు కూడాలభించ లేదు గ్రామంలొ చాలామందికి దోహదపడింది ఆర్థికంగా డబ్బులు లేనిపేదలకు ఎంతగానొ ఉపయెగపడింది, అంతెకాకుండా తాగునీరు పారిశుద్యం,కరెంట్ సమస్యను సిబ్బంది దృష్టికి తీసుకెల్లు పరిస్కరించారు, ప్ర జైలు సీజనల్ వ్యాదుల బారినపడకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు గ్రామంలొ ని వార్డునెంబర్లు,,అందరిసాకారం పెద్దలు ఉపసర్పంచు,యువకులు సేవలందిస్తున్నారు, గ్రామంలోని వార్డుల వారిగా రోడ్లను జి పి కార్మికులతొ పారిశుద్యపనులను చేపిస్తున్నారు రోడ్లకుఇరువైపులపిచ్చిమొక్క లు లేకుండా ఏరివేయించడం వంటి పనులు చేయించుతున్నారు, గ్రామంలొని పెద్దలు, యువకులు, మహిళలు సాయసాకారాలు తీసుకుని అభివృద్దికి దోహదపడు పనులు చేపడుతున్నారు నేడు గ్రామంలొ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిలొ బాగంగా గ్రామసభ నిర్వహన ఉంది ప్రజలందరు పెద్ద ఎత్తున హజరుకావాలని పిలుపునిచ్చారు,,

# మేడిగడ్డ కూలిందన్న ప్రచారం బూటకం: పల్లా రాజేశ్వర్ రెడ్డి

- హైకోర్టు తీర్పుతో కేసీఆర్, హరీష్ రావుకు ఊరట

**జనగామ ఏప్రిల్ 23(డిడి 9 వార్త )**



కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపించారు. చేర్యాల మున్సిపల్ కేంద్రంలోని పీఎంఆర్ గార్డెన్‌లో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

కాళేశ్వరం అంటే మేడిగడ్డ ఒక్కటే కాదని, అనేక రిజర్వాయర్లు, పంప్ హౌసులు, టన్నెల్లు, కాలువల సమాహారమని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా కాళేశ్వరాన్ని నిర్మించామని పేర్కొన్నారు. రూ.85 వేల కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును లక్ష కోట్ల స్కామ్‌గా ముద్రవేయడం పచ్చి అబద్ధమన్నారు.

మేడిగడ్డ పూర్తిగా కూలిపోయిందన్న ప్రచారం బూటకమని, 30 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా నిర్మాణం కదల్లేదని స్పష్టం చేశారు. రెండు పిల్లర్లు కుంగిన ఘటనకు సుమారు రూ.400 కోట్లతోనే మరమ్మతులు పూర్తవుతాయని, దానిని రూ.4 వేల కోట్లుగా చూపించడం కాంగ్రెస్ కుట్ర అని విమర్శించారు.

పీసీ ఘోష్ కమిషన్ నివేదిక చట్టబద్ధం కాదని, క్రాస్ ఎగ్జామినేషన్ అవకాశం ఇవ్వకుండా వందల మందిని నిందితులుగా పేర్కొనడం రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. హైకోర్టు తీర్పుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు నిర్దోషులుగా బయటపడ్డారని తెలిపారు.

కాళేశ్వరం ప్రాజెక్టు వల్లే తెలంగాణలో సాగు విస్తీర్ణం పెరిగి పంటలు, సంపద పెరిగాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దురుద్దేశపూరితంగా ప్రాజెక్టుపై అపవాదలు వేస్తోందని విమర్శించారు.

జగిత్యాల సభతో ఉద్యమకాలం నాటి కేసీఆర్‌ను ప్రజలు మళ్లీ చూశారని, సభకు లక్షలాది మంది హాజరై ఘన విజయాన్ని సాధించారని తెలిపారు. కేసీఆర్ ప్రసంగానికి భారీ స్పందన లభించగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశానికి తక్కువ మంది మాత్రమే హాజరయ్యారని విమర్శించారు.

మళ్లీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోతామని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.





# నర్సంపేట డిపోలో ఘటన – RTC డ్రైవర్ శంకర్ గౌడ్‌ను పరామర్శించిన ఎర్రబెల్లి

**పాలకుర్తి ఏప్రిల్ 23(డిడి 9 వార్త)**

నర్సంపేట డిపోకు చెందిన RTC డ్రైవర్ శంకర్ గౌడ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటనపై రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గారు స్పందించారు RTC కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదనే మనస్తాపంతో శంకర్ గౌడ్ నిప్పంటించుకోగా తోటి కార్మికులు వెంటనే స్పందించి వరంగల్ MGM ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నారు ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎర్రబెల్లి దయాకర్ రావు ఆసుపత్రికి చేరుకుని శంకర్ గౌడ్‌ను పరామర్శించారు ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను ప్రభుత్వం



తక్షణమే పరిష్కరించాలని ఎర్రబెల్లి సూచించారు ఈ పరామర్శ కార్యక్రమంలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారు, SRR ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి గారు పాల్గొన్నారు



# పస్రాలో వీధిలైట్లు ధ్వంసం – కొత్త లైట్లతో చీకట్లకు చెక్

- సర్పంచ్ భూక్య సుమలత, ఉప సర్పంచ్ సంజన రెడ్డి చొరవ...

**గోవిందరావుపేట, ఏప్రిల్ 23( డి డి 9వార్త)**

మండలంలోని పస్రా గ్రామంలో బుధవారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలుల,ప్రభావంతో పస్రా గ్రామపంచాయతీ పరిధిలోని 11వ వార్డులో విద్యుత్ పోల్స్‌కు సంబంధించిన వైర్లు మెల్ట్ అవ్వడంతో వీధిలైట్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. కొంతమంది ఇళ్లలో సీలింగ్ ఫ్యాన్లు, మొబైల్ చార్జర్లు, ఏసీలు వంటి గృహోపకరణాలు కూడా నష్టపోయాయి.

విషయం తెలుసుకున్న సర్పంచ్ భూక్య సుమలత, ఉప సర్పంచ్ సప్పిడి సంజన రెడ్డి, 11వ వార్డు మెంబర్ ముప్వ భాను ప్రకాష్ కలిసి గురువారం సంఘటనా స్థలాన్ని సందర్శించారు. దెబ్బతిన్న విద్యుత్ లైట్లను తొలగించి, కొత్త వీధిలైట్లను దగ్గరుండి ఏర్పాటు చేయించారు.

గ్రామంలో చీకట్లు తొలగించేందుకు వెంటనే చర్యలు తీసుకోవడంతో ప్రజలు, సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డ్ నెంబర్ కు అభినందనలు తెలియజేశారు

# జనగామలో సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ ప్రారంభం

**జనగామ, ఏప్రిల్ 23 (డిడి 9వార్త) బ్యూరో**

యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు జనగామలో సమ్మర్ స్పోర్ట్స్ క్యాంప్ నిర్వహించనున్నారు. అల్ట్రా ఎలైట్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ క్యాంప్ ఏప్రిల్ 24 నుంచి మే 24 వరకు కొనసాగుతుంది. షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ క్రీడల్లో ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ప్రతి రోజూ ఉదయం 5.30 నుంచి 7 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 6.30 వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. 16 సంవత్సరాల లోపు బాలురు, బాలికలు పాల్గొనవచ్చని నిర్వాహకులు తెలిపారు.

శ్రీనివాస నగర్ కాలనీలోని ఎస్పీఆర్ హైస్కూల్ ప్రాంగణంలో క్యాంప్ నిర్వహించనుండగా, నమోదు ఫీజును రూ.150గా నిర్ణయించారు. ఆసక్తి గల వారు ముందస్తుగా నమోదు చేసుకోవాలని నిర్వాహకులు సాయి రాం సూచించారు. మరిన్ని వివరాలకు 99591 65181 నంబర్‌ను సంప్రదించవచ్చు.

# గుత్తికోయ గిరిజన గూడెంలో ఎస్పీ పర్యటన – సమస్యలపై స్పందన

**గోవిందరావుపేట, ఏప్రిల్ 23 (డి డి 9 వార్త)**

గురువారం మండలంలోని మచ్చాపూర్ జీకే గుంపును జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామ్నాథన్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నివసిస్తున్న గుత్తికోయ గిరిజనులతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజనులు వర్షాకాలంలో వాగు పొంగిపొర్లడంతో గ్రామానికి రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయని వివరించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా వంతెన నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే తాగునీరు, విద్యుత్ సౌకర్యం, మెరుగైన రహదారుల కొరతపై తమ ఇబ్బందులను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎస్పీ, గిరిజనుల సమస్యలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకునేలా సహకరిస్తామని తెలిపారు. అడవి ప్రాంతాల్లో చెట్లను నరికరాదని, ఇతర రాష్ట్రాల నుండి కొత్త వ్యక్తులను గుంపులోకి అనుమతించవద్దని సూచించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని గిరిజనులకు అవగాహన కల్పించారు. దేశవ్యాప్తంగా మావోయిస్టు ప్రభావం తగ్గుముఖం పట్టిందని పేర్కొన్న ఎస్పీ, గిరిజనుల పిల్లలు తప్పనిసరిగా విద్యను అభ్యసించాలని, పాఠశాల స్థాయిలో డ్రాప్‌అవుట్లు లేకుండా చూడాలని సూచించారు. విద్య ద్వారానే మంచి భవిష్యత్తు సాధ్యమని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, నీటి సీసాలు పంపిణీ చేశారు.



## మండలగూడెం జెడ్పిహెచ్ఎస్‌కు వాటర్ ప్యూరిఫయర్ ఏర్పాటు

**జనగామ ఏప్రిల్ 23 (డిడి 9వార్త ) బ్యూరో**

మండలగూడెం గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో గురువారం "స్ట్రీట్ కాస్ - ది వాటర్ ప్రాజెక్ట్ " ఆధ్వర్యంలో నీటి శుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌కు చెందిన ప్రాజెక్ట్ నిర్వాహకుడు ఫౌజీ పర్మిందర్ సింగ్ మార్గదర్శకత్వంలో నలుగురు బీటెక్ విద్యార్థులు పాఠశాలకు వచ్చి ప్యూరిఫయర్‌ను అమర్చారు.

ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా, గ్రామ సర్పంచ్ ద్యాగల రాజశేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ ఉత్తెపు ఉమారాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థుల కోసం స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామమోహన్, రవీందర్, అనిల్ కుమార్, మల్లేశ్, విజయలక్ష్మి, భాను రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## జేఈఈ మెయిన్స్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థికి షైన్ హై స్కూల్ ఘన సన్మానం

**బోనకల్,ఏప్రిల్ 23,(డీడీ9 వార్త):**

ఇటీవల విడుదల చేరిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో స్థానిక షైన్ హై స్కూల్ విద్యార్థిని వి వట్టికొండ లహరి తండ్రీ రామకృష్ణ, రావినూతల గ్రామం, ఆల్ ఇండియా 50 వ ర్యాంక్ సాధించింది... లహరి నర్సరీ నుంచి 10వ తరగతి వరకు షైన్ హై స్కూల్ లో చదివింది..తదుపరి ఇంటర్మీడియట్ శ్రీచైతన్య కాలేజ్ ఖమ్మం లో చదువుతూ వుంది...గ్రామీణ ప్రాంతం అయినప్పటికి, కార్పొరేట్ స్థాయిలో విద్య ని అందించాలని లక్ష్యం తో మన షైన్ హై స్కూల్ మెరుగైన విద్యని అందిస్తుంది...

ఏ విద్యార్థి కి అయిన ప్రారంభ దశలో అభ్యసించే విద్య నాణ్యమైనది మరియు మెరుగైనది అయి ఉండాలి, అప్పుడే విద్యార్థి భవిషత్తు లో అభ్యసించే ఉన్నత విద్య సులభమవుతుంది..అలా విద్యార్థుల బంగారు భవిషత్తు కి బాటలు వేయడానికి మన షైన్ హై స్కూల్ ఎప్పుడు ముందు ఉంటుంది.

మొన్న విడుదల చేసిన ఇంటర్మీడియట్ రిజల్ట్స్ లో కూడా స్టేట్ 2వ ర్యాంక్ సాధించిన విద్యార్థిని సాయి హర్షిని మన షైన్ హై స్కూల్ లో నర్సరీ నుంచి 10వ తరగతి వరకు చదివింది...అంతే కాక ఇంటర్మీడియట్ లో సాయి హర్షిని తో పాటుగా 466 మార్కులు సాధించిన విద్యార్థులు సుష్మ, జ్యోషిత, ఉమామహేష్,ఇంకా 400 పైగా సాధించిన వాళ్ళు 10మంది విద్యార్థులకు పైగా వున్నారు... ఇలాంటి విజయలన్నిటికీ మన షైన్ హై స్కూల్ వేదిక అయ్యింది అని చెప్పడం లో అతిశయోక్తి లేదు...

ఈ సందర్భంగా కరెస్పాండంట్ అన్సర్ పాషా మాట్లాడుతూ ఈ విద్యాసంవత్సరం లో ఐఐటీ విద్య ని కూడా ప్రవేశపెట్టాం అని, ఈ ఐఐటీ పరీక్షల్లో కూడా విద్యార్థులు మంచి మార్కులు సాధించి ప్రతిభ కనపరిచారు అని అన్నారు..వచ్చే అకాడమిక్ సంవత్సరం లో ఈ ఐఐటీ విద్యని పూర్తి స్థాయిలో పిల్లలకి అందిస్తాం అని దీనితో పాటు ఏఐ రోబోటిక్స్ కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నాం అని అన్నారు.

ఈ సందర్భంగా మన షైన్ హై స్కూల్ తల్లిదండ్రులు అందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు... వారి ఆధారాభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని ఇంకా ఇలాంటి విజయాలు ఎన్నో సాధించాలని అన్నారు.. ఈ కార్యక్రమం డైరెక్టర్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ శ్వేత, అడ్మినిస్ట్రేటర్ డేగల వేలాద్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మేడారంలో ముమ్మరంగ పారి శుద్య పనులు..!!





- గద్దెల ఆవరణలో చెత్త,చందారం ఏరివేత,,,
- పనులను పరశీలించిన సర్పం చు ఫీరీలభారతి-వెంకన్న,,
- భక్తులు,,గ్రామస్తులుకోసం ఈ పనులు,,,
- ప్రజాసమస్యలపై దృస్టిపెట్టి
- పరిస్కారం దిశగ పనులు,,

**ఏటూరునాగారం క్రైం డిడి 9వార్త ఏఫ్రీల్ 23**

మేడారంలో పారిశుద్యపను చేస్తున్నారు గ్రామపంచాయితీ సిబ్బంది, కారొబార్ ఈపనులను చేపిస్తున్నారు ప్రతీరోజు వేలాదిగా భక్తులు వస్తున్నారు ఆదివారం అయితె చేప్పవశం ఉండదు ఉదయం 5 గంటల నుంచి 9 గంటలకె మొక్కులు ముగించుకుని పోతున్నారు ఎండతీవ్రత బాగా పెరుగును భక్తులు వ్యర్థపదార్థాలను ప్లాస్టిక్ కవర్లు,,విస్తార్లు పడవేస్తున్నారు గద్దెలచుట్టు గద్దెల ముందు ఐటిడిఎ క్యాంపుకా ర్యాలయం చిలకలగుట్ట రోడ్డు ఈఏరియలలో పడవేసిన చెత్తంతా ఏరివేయించి, ట్రాక్టర్ లో ఎత్తించి ఊరివెనుకగల డంపింగ్ యార్డులో పడవేస్తున్నారు రెండు,,మూడురోజులుగ పారిశుద్య పనులు చేస్తు న్నారు ఈపనులను దగ్గర ఉండి సర్పంచు పీరిలభారతివెంకన్న పరశీలిస్తున్నారు చెత్త,చెదారం నిలువ ఉంటె జాతరకు వచ్చిన భక్తులు ,,గ్రామస్తులు సీజనల్ వ్యాదులు ప్రబలె అవకాశాలు ఉన్నాయి విషజ్వారాలు రాకుండా ముందు జాగ్రత్తగ చర్యలు చేపడుతున్నారు,అంతెకాకుండా గ్రామంలొ నెలకున్న సమస్యలపై కొత్త సర్పంచు దృస్టిపెట్టారు పరిస్కరించెవిదంగా పనులుచేపిస్తు న్నారు పీరీలవెంకన్న అంటెనె అభివృద్ధి,, అభివృద్ధి అంటెనె పీరీల వెంకన్న అనెవిధంగా గ్రామంలొ పేరుగాంచెను గడసిన చాలాచాలంగా గ్రామంలొ నెల కున్న సమస్యలను మహిళలు యువకులు విద్యార్థులు,,రైతన్నలు ఏసమస్యవచ్చిన తానె భుజంమీద వేసుకుని చేయించి వాల్లకు పనులు పరిస్కరిం చేది,

## ఉన్న ఊరుకు సేవ చేయడం చాలా గొప్పది

- నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం

**పాలకుర్తి ఏప్రిల్ 23(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం పెద్ద వంగర మండలం రామచంద్రు (ఆర్సీ) తండాలో గ్రామ సర్పంచ్ కవిత ప్రదీప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్‌ను మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ప్రజల మౌలిక అవసరాల్లో తాగునీరు అత్యంత కీలకమని పేర్కొన్నారు తండా ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన మంచినీరు అందించాలనే లక్ష్యంతో ఈ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు వాటర్ ప్లాంట్ నిర్వహణలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ట్యాంకులను సమయానికి శుభ్రపరుస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందించాలని నిర్వాహకులకు సూచించారు అనంతరం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెద్ద వంగర మండల బీఆర్ఎస్ నాయకులు ఆర్సీ తండా నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు





## ఆర్టీసీ సమ్మెకు టీఆర్పీ మద్దతు

**జనగామ, ఏప్రిల్ 23(డిడి 9వార్త ) బ్యూరో**

ఆర్టీసీ కార్మికుల సమ్మెకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) మద్దతు తెలిపింది. జనగామ డిపో వద్ద జరుగుతున్న నిరసనలో పార్టీ జిల్లా నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కట్ల సదానందం మాట్లాడుతూ, కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండివైఖరి వీడి చర్చలు జరపాలని సూచించారు.

కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని, టీఆర్పీ అండగా ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్ ముదిరాజ్, మైనార్టీ అధ్యక్షుడు బబ్బులు, యూత్ నాయకులు బోడా రమేష్, ముక్క విష్ణువర్ధన్, జలీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- మొక్కజొన్న కోనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు

**బోనకల్,ఏప్రిల్ 24,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని పెద్దబీరవల్లి గ్రామంలో మార్క్ ఫెడ్ సౌజన్యంతో పిఏసిఎస్ అధ్వర్యంలో మొక్కజొన్న కోనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ సర్కారు కృషి చేస్తుందని అన్నారు.రైతులు పండించిన పంటలను చివరి గింజ వరకు ప్రభుత్వం కోనుగోలు చేస్తుందన్నారు..రైతే రాజు అని,రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని,రైతుల తమ పంటలను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,సారథ్యంలో రైతు సంక్షేమానికి ప్రత్యేక చర్యలు కోనసాగుతున్నాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్,డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు ,టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్, పెద్దబీరవల్లి సర్పంచ్ చింతలచెరువు కోటేశ్వరరావు,ఆయా గ్రామాల సర్పంచులు,రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

